కాసానితోనే బీసీలకు సముచిత న్యాయం

బీసీలపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలను నమ్మేది లేదు

జ్ఞానేశ్వర్‌కే తమ మద్దతు అంటున్న బీసీ నేతలు

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే బీసీలు అధోగతిపాలవ్వడం ఖాయమని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా మారడం తప్పితే.. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు తమ అహంకారపూరిత మాటలతో బీసీల ఐక్యతను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేతలకు వత్తాసు పలికితే రాబోయే రోజుల్లో బీసీ వర్గాలకు ఎదురయ్యే పరిస్థితులు ఇప్పుడే కండ్ల ముందర కదలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీల ఐక్యతకు కృషి చేస్తున్న బీసీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలిచి గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు.

- రంగారెడ్డి, మే 11 (నమస్తే తెలంగాణ)

కాసాని గెలిస్తేనే బీసీలకు న్యాయం

పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ గెలిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో గెలిచిన ఇద్దరు ఎంపీలు బీసీలను అస్సలు పట్టించుకోలేదు. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసి, అనేక పథకాలు అమలు చేశారు.

– ఈదుల సుధాకర్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు, షాబాద్

ముదిరాజ్ బిడ్డను గెలిపించుకుందాం

ఎంపీ ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటుపడే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుందాం. ఉమ్మడి రాష్ట్రంలోని 96 కులాలను ఏకం చేసి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా రంగారెడ్డి జిల్లాలో ఆయనకు మంచి పట్టుంది.

– భూపతి రాజేందర్‌ముదిరాజ్, ముద్దెంగూడ(షాబాద్)

కాసానిని గెలిపించుకుంటాం

బీసీలపై నమ్మకంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిగా బరిలో దించారు. బీసీలమంతా ఏకమై కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపిస్తాం. ప్రతి బీసీ బిడ్డ ఆలోచించి ఓటు వేసి, కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడతాం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు.

– రవీందర్‌సింగ్ తన్వర్, బషీరాబాద్

జ్ఞానేశ్వర్ గెలుపు.. కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో.. కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కావాలి. బీసీలను చిన్నచూపు చూసే కాంగ్రెస్, బీజేపీలను ఓడించే సరైన సమయం వచ్చిందని బీసీ బిడ్డలు ముక్తకంఠంతో చెబుతున్నాయి. బలహీనవర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే పార్టీ ఒక్క బీఆర్ఎస్సేనని.. ప్రతి బీసీ బిడ్డ గుర్తుంచుకోవాలి.

– తాహెర్, బీఆర్ఎస్ మైనార్టీ యువజన నాయకుడు

జ్ఞానేశ్వర్‌ను గెలుపించుకుంటాం

చేవెళ్ల లోక్‌సభ బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో అగ్ర వర్గాల నాయకులను నమ్మి మోసపోయాం. మన బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓట్లు కాసే చెట్లుగా మార్చుకున్నారు తప్ప బీసీలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు.

– నర్సింహులు, మున్నూరుసోమారం, ధారూరు మండలం

బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలు ఏకమై అఖండ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. అన్ని రాజకీయ పార్టీల బీసీ నేతలు ఈసారి కాసానిని గెలిపించుకునేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం.

– వీరన్న, మోమిన్‌కలాన్, ధారూరు మండలం

ఓటుతో సత్తా చాటుదాం

చేవెళ్ల బీఆర్ఎస్ బీసీ అభ్యర్థి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకునే విషయంలో వెనుకబడిన వర్గాలన్నీ పార్టీలకతీతంగా కలిసి రావాలి. ఓటు ద్వారా బీసీల బలం ఏమిటో హేళనగా మాట్లాడే పార్టీలకు నిరూపిద్దాం. ఏండ్ల తరబడి ఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలకు ఉపయోగపడుతున్నాం. ఈ ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నది.

– మల్లేశ్ గౌడ్

కాసానికి ముదిరాజ్‌లు ఓట్లు వేయండి

ముదిరాజ్ బంధువులు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓట్లు వేసి గెలిపించుకుందాం. బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు. మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ ఉద్యమ నేతకు బాసటగా నిలబడుదాం. బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం. పార్లమెంట్‌లో బడుగుల గళం వినిపించాలంటే కాసానికి ఓట్లు వేసి గెలిపించుకుందాం.

– దండు గణేశ్ ముదిరాజ్ (ముదిరాజ్ సంఘం బాలాపూర్ మండల నాయకుడు)

బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం

చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం. ప్రతి బీసీ ఇంటి గడపను తడుదాం. కాసానికి ఓట్లు వేయిద్దాం. కంకణబద్ధులమై పనిచేద్దాం. కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. వారికి బుద్ధి చెప్పాలంటే కాసానిని గెలిపించుకోవడం ముఖ్యం. అందరం ఒక్కటి అవుదాం. చేవెళ్ల నుంచి బీసీ రాజ్యాధికార బావుటా ఎగురవేద్దాం.

– సాయి ప్రణయ్ (ముదిరాజ్ సంఘం యువజన నాయకుడు)

బీసీల బలమేంటో చూపిస్తాం

బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీల ఐక్యతతో చేవెళ్లలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు మా వంతు కృషి చేస్తాం. ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. పార్టీలు కులాలకతీతంగా ఉండాలే తప్ప కులాలను కించపరిచేలా మాట్లాడటం, చేయడం సరికాదు.

– దొంతి శ్రవణ్ కుమార్, గంగారం

కలిసి పనిచేస్తే సాధించలేనిదంటూ ఉండదు

చట్ట సభలో బీసీల వాటా కోసమై బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ గెలుపులో సబ్బండ బీసీ వర్గాలు పాలు పంచుకోవాలి. బీసీలంతా ఐక్యతతో పోరాడి కాంగ్రెస్ లాంటి పార్టీలకు మన బలమేంటో చూపిద్దాం. కాసాని గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందాం. మన వర్గానికి చెందిన నాయకుడిని గెలిపించుకుంటే మనలాంటి వారికి సరైన న్యాయం జరుగుతుంది.

– సతీష్ కుమార్, మియాపూర్

జ్ఞానేశ్వర్ గెలుపు బీసీల ఐక్యతకు మలుపు

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలందరూ కృషి చేయాలి. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీసీ నాయకుడైన కాసాని ఎంపీగా బరిలో ఉండేలా అవకాశం కల్పించారు. ప్రస్తుత తరుణంలో బీసీలందరూ ఏకమై కారు గుర్తుకు ఓటు వేయాలి. దీంతో బీసీల ఐక్యతకు మరో మలుపు అవుతుంది. బీసీలు రాబోయే రోజుల్లో మరింత రాజకీయ చైతన్యవంతులుగా తయారవుతారు.

– రాములు, ఎన్కేపల్లి, పూడూరు మండలం

బీసీల ఐక్యతను చాటుదాం

బీసీల ఐక్యత అంటే ఎలా ఉంటుందో ఈ ఎన్నికల్లో చూపిద్దాం. చేవెళ్ల బీఆర్ఎస్ అభర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలి. బడుగు, బలహీన వర్గాల నాయకుడు, ఉద్యమ నేత కాసానికి మద్దతు తెలపాలి. ఇదివరకు రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూసాయి. ఇప్పుడలా జరగనివ్వొద్దు. రాజ్యాధికారం దిశగా అడుగులు చేసే సమయం వచ్చింది.

– కాసిగారి యాదగిరి, మైలార్‌దేవ్‌పల్లి

కాసానిని గెలిపించుకుందాం

బీసీల సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలంతా కలిసికట్టుగా ఓటు వేసి గెలిపించాలి. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. అలాంటి నాయకుడు లోక్‌సభకు వెళితే పేద, బడుగు, బలహీన వర్గాలు మరింత అభివృద్ధి చెందుతారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లను వాడుకొని గెలుపొందారు.

– యాంజాల మహేశ్‌రాజ్, పద్మశాలీపురం

ప్రతి ఓటు కీలకమే..

- కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఈవెంట్ విల్లా ఫంక్షన్ హాల్‌లో బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త

మన్సూరాబాద్, మే 11: ప్రతి ఓటు ఎంతో కీలకమని పోలింగ్ రోజున బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈరెడ్డి గార్డెన్‌లో శనివారం మన్సూరాబాద్, హయత్‌నగర్, బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం డివిజన్ల పరిధికి చెందిన బూత్ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆయన బూత్ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ముగిసే వరకు ఏజెంట్లు బూత్‌లలోనే ఉండాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్త, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వివిధ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, శ్రీధర్‌గౌడ్, చింతల రవికుమార్, కటికటరెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, మల్లీశ్వరి, అంజలి, టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

రాగిడికి మద్దతుగా ప్రచారం..

మన్సూరాబాద్: రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలువనున్నట్లు నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిరంజీవి తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా శనివారం నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పాటి చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసిన బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేవన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రశాంత్‌గౌడ్, కాటెపాక రవి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎంఈరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

మార్గదర్శి కాలనీలో కారు గుర్తుకు ఓటెయ్యాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న పెంబర్తి శ్రీనివాస్

మల్లాపూర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న దండు గణేశ్ ముదిరాజ్

బడంగ్‌పేట,మే11: మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల చివరి రోజు ప్రచారం విస్తృతంగా చేశారు. మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో, బడంగ్‌పేట, మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ సత్తా చాటుతాం...

ఆర్కేపురం : చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకోని బీఆర్ఎస్ సత్తా చాటుతామని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మార్గదర్శి కాలనీలో చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాయన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీమన్నారాయణ, మహమ్మద్ జాహెద్, కంచర్ల శేఖర్ పాల్గొన్నారు

కేసీఆర్ పాలనను కోరుకుంటున్నరు..

ఆర్కేపురం: చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. శనివారం గ్రీన్ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు 15 రోజులుగా ఆర్కేపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో ప్రచారం నిర్వహించే సమయంలో ప్రతి ఓటర్‌ను కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరామన్నారు. ప్రచారం నిర్వహించే సమయంలో ఐదు నెలలకే ప్రజలందరూ కేసీఆర్ పరిపాలనను కోరుకుంటున్నారని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలందరు సంతోషంగా ఉన్నారని, సబితాఇంద్రారెడ్డి బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, వీరమళ్ల రామ్‌నరసింహాగౌడ్, మారాజు రామాచారి, గొడుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, కంచర్ల శేఖర్, బాలుశ్రీ, శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్

మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

సైదాబాద్: ఎన్నికల నేపథ్యంలో సైదాబాద్ సింగరేణి గుడిసెల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకొంది. ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం...సింగరేణి గుడిసెల్లో నివసించే ఆటో డ్రైవర్లు నేనావత్ రవి, ఇస్లావత్ మాతృ కొంత కాలంగా స్థానికంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో పోలీసులు వారి ఇండ్లపై దాడిచేశారు.

రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

కందుకూరు: రాష్ట్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా కందుకూరులో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో మల్లేశ్, జగన్, పాండు, జైపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి,కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

ఆర్కేపురం, మే 11 : ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ, టీడీపీ నుంచి పలువురు నాయకులు దేప భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేశ్ నేత, అక్బర్, హైమద్ తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌గుప్తకు సత్కారం

ఎల్బీనగర్ , మే 11: నిస్వార్థంగా సమాజహితం కోసం పనిచేసే వారు నిజమైన నాయకులని ఆకృతి సంస్థ అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. శనివారం అక్షయ తృతీయ సందర్భంగా ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో పేదలకు సేవలు అందిస్తున్న ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తను సత్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎందరో యువతీ ,యువకుల వివాహానికి పాతికేళ్లుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తను అభినందించారు. ప్రముఖ న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ యువకుడుగా ఉన్న సమయం నుంచే ఉప్పల శ్రీనివాస్ గుప్త సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మధర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షుడు చేపూరి శంకర్, మహిళా నేతలు గౌరి, పద్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో పటిష్ట బందోబస్తు

పోలీసులకు సూచనలు చేస్తున్న సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ జానకి

సైదాబాద్, మే 11 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాతబస్తీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తమ విధుల్లో సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ జానకి సూచించారు. శనివారం సాయంత్రం చంపాపేటలోని గార్డెన్‌లో అదనపు బలగాల పోలీసులకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం జరిగే లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వివిధ ప్రాంతాలను నుంచి వచ్చిన అదనపు బలగాలకు స్థానిక పోలీసులు సమన్వయం చేసుకోవాలని, సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సౌత్‌ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ స్వామి, సైదాబాద్, మలక్‌పేట, సంతోషినగర్, చాంద్రాయణ గుట్ట డివిజన్ల ఏసీపీలు, ఆయా డివిజన్ల పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు బలగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే మజ్లిస్ లక్ష్యం

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

మలక్‌పేట, మే 11: ఎంఐఎం దళిత, గిరిజన, పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడే పార్టీ అని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన శనివారం ఎంఐఎం పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా పాత మలక్‌పేట డివిజన్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. జలాల్ స్వీట్ హౌజ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రేస్‌కోర్స్ రోడ్, రిలయన్స్ డిజిటల్స్ మాల్ మీదుగా మూసారాంబాగ్ చౌరస్తా, డీ మార్ట్, అక్బర్‌బాగ్, చంచల్‌గూడ, ఆజంపురా, చాదర్‌ఘాట్ నుంచి నల్గొండ చౌరస్తా వరకు కొనసాగింది.

ఈటలను గెలిపించాలి

అవినీతిరహిత పాలన కోసం ప్రతిఒక్కరూ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. – మన్సూరాబాద్, మే 11:

ఓటు హక్కును వినియోగించుకోండి

షేక్ అక్బర్

సిటీబ్యూరో, మే 11 (నమస్తే తెలంగాణ):ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి షేక్ అక్బర్ సూచించారు. శనివారం ప్రచారం చివరి రోజు కావడంతో ఆయన మలక్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనతో ప్రజలు కాంగ్రెస్ ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. హైదరాబాద్‌లో తక్కువ పోలింగ్ శాతం నమోదవుతుందని, ఈ సారి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ఉపయోగించుకునేలా కార్యకర్తలు వారిని అప్రమత్తం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరూ విచక్షణతో ఓటు వేయాలని షేక్ అక్బర్ సూచించారు.

జోరుగా బీజేపీ ప్రచారం

మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో చివరి రోజు బీజేపీ శ్రేణులు డివిజన్ల వారీగా ర్యాలీలు నిర్వహించి ప్రచారం చేశారు. గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దాసరి జయప్రకాశ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని అన్ని కాలనీల్లో బైక్ ర్యాలీ నిర్వహించి మల్కాజ్‌గిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించ